# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.06-05-2018.**

## అర్ధరాత్రి ఒక వ్యక్తి దగ్గర నగదు దొంగతనం చేసి పారిపోతున్న ఇద్దరు నిందితులను చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు

నగర పోలీస్ కమీషనర్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై అన్ని పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో పటిష్టమైన నిఘావ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది. అంతే కాకుండా సమాచారం అందిని వెంటనే సంఘటనా స్థలానికి అతి తక్కువ సమయంలో వెళ్ళి సమస్యని అదుపు చేయడానికి పటిష్టంగా చర్యలు తీసుకోబడ్డాయి. ది.05.05.2018వ తేది అర్ధరాత్రి సుమారు 12.30 గంటల సమయంలో విజయవాడ గవర్నర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో అర్బన్ ఎమ్.ఆర్.ఓ ఆఫీసు బస్టాప్ వద్ద ఇద్దరు వ్యక్తులు నడుచుకుంటూ వెళ్ళుతున్న వ్యక్తిని అడ్డగించి అతని జేబులోని నగదును దొంగతనం చేసి పారిపోతున్నట్లు ఒక పౌరుడు కంట్రోల్ రూమ్‌కు డైల్ 100కు కాల్‌చేసి చెప్పగా సమాచారం అందుకున్న కంట్రోల్‌రూమ్ సిబ్బంది వెంటనే అప్రమత్తమై రాత్రి గస్తీ తిరుగుతున్న గవర్నర్‌పేట రక్షక్ ఇంఛార్జికి మరియు బీటు సిబ్బందికి తెలపగా నిందితులను వెంటాడి చాకచక్యంగా వ్యవహరించి పట్టుకోవడం జరిగింది.

వివరాలలోకి వెళ్ళితే.... హైదరాబాద్, మేడ్చర్ల జిల్లా, ఘట్‌కెసరి, సాయినగర్‌కు చెందిన కాసర్ల రవిందర్ రెడ్డి (52) హైదరాబద్‌లో మార్కెటింగ్ సేల్స్ ఆఫిసర్‌గా పనిచేస్తుండగా ది.05.05.2018వ తేది హైదరాబాద్ నుండి విజయవాడ గొల్లపూడి ఆఫీసులో మీటింగ్ ఉన్నందున ఉదయం 8 గంటలకు వచ్చి సాయంత్రం 5 గంటల వరకు ఆఫీసు మీటింగ్ చూసుకుని, ఆతరువాత విజయవడ ఏలూరు రోడ్డులో తన సొంత పనులు చూసుకుని, రాత్రి 9.30 గంటల సమయంలో అర్బన్ ఎమ్.ఆర్.ఓ ఆఫీసు సమీపంలో ఉన్న తన స్నేహితుడుని కలిసి 12.30 గంటల సమయంలో ఐలాపురం ఎదురుగా ఉన్న ప్రశాంతీ లాడ్జికి వెళ్ళుచుండగా అర్బన్ ఎమ్.ఆర్.ఓ ఆఫీసు ఎదురుగా ఉన్న బస్టాప్ వద్దకు వచ్చు సరికి ఇద్దరు వ్యక్తులు తనను అడ్డగించి తన జేబులో ఉన్నటువంటి రూ.7,000 నగదు లాకున్ని పారిపోవుతుండగా అటుగా వెళ్ళుతున్న ఒక పౌరుడు వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్‌కు కాల్ చేసి చెప్పాడని చెప్పాడు. వెంటనే అ ప్ర మ త్త మై న కంట్రోల్‌రూమ్ సిబ్బంది వెంటనే గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్ రాత్రి రక్షక్‌ను మరియు గస్తీ తిరుగుతున్న బీటు సిబ్బందికి సెట్ ద్వారా సమాచారం ఇచ్చి నైట్ రౌండ్ ఆఫిసర్ గారికి తెలియచేయడం జరిగింది వెంటనే నైట్ రౌండ్ ఆఫిసర్ విజయవాడ నగరంలో నైట్ బీటు సిబ్బందికి, రక్షక్ సిబ్బందికి, బ్లూకోట్ సిబ్బందికి మరియు ఆయాపోలీస్‌స్టేషన్ నైట్ రౌండ్ సిబ్బంది వెంటనే వాహనాల తనిఖీలు చేపట్టి అప్రమతం చేసి నిందితులను గురించి గాలించడం జరిగింది.

ఈ క్రమంలో గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్ నైట్ రౌండ్ రక్షక్ ఇంఛార్జి ఎ.ఎస్.ఐ-705, శ్రీ యమ్.కొండలరావు గారు, బీటు నెంబర్-4 సిబ్బంది పిసి-2366, శ్రీ వి.సోభన్‌బాబు, హెచ్‌జి-339 శ్రీ మీర్ ఆహమద్ ఆలి, బ్లూకోట్ పిసి-1801, శ్రీ మహమద్ ఇమ్రాన్‌ఖాన్, హెచ్‌జి-438 శ్రీ ఎస్.వి.వి.ఆంజనేయులు గారు అప్రమత్తమై సంఘటన జరిగిన అర్బన్ ఎమ్.ఆర్.ఓ ఆఫీసుకు చేరుకుని చుట్టుప్రక్కలా విచారించి నిండితుల గురించి గాలించగా ఇద్దరు వ్యక్తులలో జువనైల్ నిందితుడు అర్బన్ ఎమ్.ఆర్.ఓ ఆఫీసు కాంపౌండ్‌లో పట్టుకోనగా మరో వ్యక్తి గొడ దూకి పారిపోగా ఆవ్యక్తిని వెంబడించి హన్మాన్‌పేట కేసినేని కార్గో దగ్గర గుర్తించి పట్టుకోవడం జరిగింది. వెంటనే రక్షక్ ఇంచార్జి, బ్లూకోట్, బీటు సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి నిందితులను అందుపులోకి తీసుకోవడం జరిగింది

పట్టుబడిన నిందితులలో జువనైల్ పాతనేరస్థుడు ఇతనిపై ఏలూరు టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మూడు దొంగతనం కేసులు నమోదు అయినట్లు వెల్లడి అయినది.

సమయస్ఫూర్తితో వ్యవహరించి ధైర్యసాహసాలను ప్రదర్శించి దొంగతనం చేసిన నిందితులను పట్టుకున్న రక్షక్ ఇంఛార్జి ఎ.ఎస్.ఐ-705, శ్రీ యమ్.కొండలరావు గారు, బీటు నెంబర్-4 సిబ్బంది పిసి-2366, శ్రీ వి.సోభన్‌బాబు, హెచ్‌జి-339 శ్రీ మీర్ ఆహమద్ ఆలి, బ్లూకోట్ పిసి-1801, శ్రీ మహమద్ ఇమ్రాన్‌ఖాన్, హెచ్‌జి-438 శ్రీ ఎస్.వి.వి.ఆంజనేయులను విజయవాడ నగర పోలీస్ కమీషనర్‌గారు అభినందించినారు.

-- xx --